



# అదో దాంపత్యం

శ్రీ
కె. గోపాల కృష్ణమాచార్యులు

“ఏమీ నేను మొదటినుంచీ ఎంతో ప్రాణంగా చూచుకుంటూయున్న మా ఆయన్ను మందులు మాకులూ పెట్టి మాయ సత్తెమ్మ ఎందుకని ఒళ్లో వేసుకుని కునకడం? అదేదో యీవేళ మా ఆయన్ని కనుక్కు తీరాలి:” అంటూ ముప్పది ఏళ్లున్న ముత్తైదు రుక్మిణమ్మగారు మడిచారపోసి కట్టుకున్న పెదన ఊదారంగు బట్టలో సూర్య చంద్రుల్లా మెరసే మంగళ సూత్రాలతోటి కార్తీక పౌర్ణమిలా ప్రత్యక్షమయ్యారు. ముఖం తామర పువ్వులా ఉన్నప్పటికి అంతకంటె పెద్ద కుంకుమ బొట్టు ఆ చాయపసుపుపూసిన మొగము మీద పెడితే సంధ్యారాగంలో కాల్చేసిన ఇనప పెనంలా ఉంటే సూరన్నను ధిక్కరిస్తూవున్నది.

ఆ మట్టుగా ఆయనగారి మేడమీదికి మెల్లిగా వెళ్లేసరికి మరియొక మోడరన్ ఫేషన్‌లో యున్న అమ్మాయిని ఊయ్యాలలో కూర్చోపెట్టుకుని ఉవ్విళూరుతోయున్న ఆయన్ను చూచింది. చూచి నిర్ఘాంతపోయింది. మేఘంలో మెఱుపులావుండే ఆపిల్లనుచూస్తే చవితన్న దుఃఖమేకాని రుక్మిణమ్మగాకదేమో ఆనందమెక్కువై వెనక్కొక్క గంతువేసి వెళ్లిపోయింది. ఆయనగారి మేడమీంచి తన మేడలోకివెళ్లిన వెంటనే దాసీ దాన్ని కంగారుగా పిలిచేసింది. సత్తెమ్మగారి దగ్గరకు సవతి వర్తమానం. శుభవర్తమానంగా పంపించింది. రుక్మిణమ్మగారికి అంత సంతోషం ఎందుకంటే సత్తెమ్మగారిచేత ఆయని కాలితాపులు తగలుకుండ తప్పిపోయినందుచేత. దాసీదివెళ్లేసరికి సత్తెమ్మ ముఖం కడుక్కొని చద్దిఅన్నంతిని మంచంమీద పడుక్కుందాం కదా మట్టి కాళ్లతో తంతే బట్టలుకూడా మురికౌతాయి, చాకలిది తిడుతుందని కాబోలును గుండ్రటి పీనుమీద కాళ్లు తుడునుకుంటూ ఒక చేతితో దువ్వెన ఒక చేతిలో అద్దం పట్టుకుని పద్మముమీద లక్ష్మీదేవిలాగ తలదువ్వడానికి వస్తూన్న ఆయనేమోనని కోరచూపులతో చూస్తూ ప్రత్యక్షమైంది రుక్మిణమ్మగారి దాసీ దానికి.

"ఇక్కడికి రావడానికి నీ కే మవసరం వచ్చింది? మీ రుక్మిణమ్మతోటి పదేపదే వర్తమానంపంపనక్కరలేదని చెప్పు"

"కకకక కాదండి మిమిమిమీ"

"ఏమిటీ గోల మాయింటలేదని చెప్పలేదు నత్తిముండ పో"

"క కాదండి కు కు కుట్టయ్యగారండి మరేండి"

"నీ మొహంముండా తొందరగా ఏడు. మా మాయలమారి మొగుడు రుక్మిణమ్మగారి ఇంటికివచ్చినాడా? రానియ్యి కనుక్కుంటాను ఆసంగతేదో."

"క క కాదండి హహహహా, హహహహా, మురేండి ము, ముముము హాహహహహా, హహహహహా హా:—

హహహహ హహహహ

"ము, ము, ఎమిటే నీ మొహంముండా నీదాసీత్వానికి రుక్మిణమ్మగారి అమ్మగారత్వానికి సరిపోయింది. బెజవాడ సరస్వతిటాకీసువారి ద్రౌపదీవస్త్రాపహరణంలో చెఱుకుకట్ట తింటూంటే చెయ్యి తెగినట్లుగా ముంజికాయలు తింటూ మూతి కోసుకున్నాడా ఏమిటి? అపుడు ద్రౌపతీదేవుంది కనకచీర చింపి చేతికి కట్టుకట్టింది. ఇప్పుడు మూతికేం కట్టుకట్టాలో నాకు తెలియదు ఖర్మం. త్వరగా చెప్పు ముండా అతని మేడలోనే వున్నాడా" అంటూ సత్తెమ్మగారు హిహిహిహీ అంటూ ఇల్లంతా ఎగిరిపోయేట్టు దాసీ దేదో కాదని మొఱపెడుతూయున్నా రెండు చీపురుకట్ట దెబ్బలు దాన్ని బజాయించి చరచర వీధిలోకి నడచివచ్చి, బురబుర వీధిలోంచి తారురోడ్డుమీదుగా ఆయన గారిమీది కొకసారి దృష్టిసారించి. కళ్లు చికిలించి, నడుంబిగించి, కాళ్లు జాడించి మూతి ముడిచి అతి ప్రయత్నం మీద సుమ్మోలుడిగి "సైసు" అని రెండు కేకలేశారు, గూని దాంతో గునగున లాడుతూయున్న ఒంటికంటి గుడ్డి జట్కాతోలువాడు గుడిగలోంచి ఊడి ఇవతల పడేట్టుగా. సైసు సార్టు గుఱ్ఱాలిని తోలుకొని ప్రణయ భంగానికి పేలుకుంటూ ప్రత్యక్షమయ్యాడు ఉత్తరునికి సారథ్యానికి ఒప్పుకున్న బృహన్నల మొహం వీడూను. సైసు "ఏం టమ్మోకంగారుగా కేకలేశా"

"ఏమిరా బుద్ధిలేదు బగ్గని సిద్ధంచెయ్యి."

"ఆ! ఏంటమ్మో గెంతులు, వచ్చేదా-ఏం కిట్టయ్యగాని రుక్మిణమ్మగోరి యింటికెల్లే డేంటి."

"ఏడిశావు తొందరగారా."

గణ, గణలాడుతూ బగ్గీవచ్చి నిలిచింది. ముసలమ్మ మొఱ వినకుండా సత్తెమ్మ సణుగుకుంటూ సార్టెక్కింది. సత్తెమ్మగారి సార్టు వెడుతూంటే ఆ ఊదారంగుచీరా; వంటినిండవస్తువులు, బర్మాముడి, ముడినిండా చేమంతిపూలు పూలకంటె పచ్చనైన మొఖం, మొహానికి మోదంచేకూర్చే లోలకులు లోలకులకు సరిపడ్డ చెక్కులు, చెక్కులకు చేరబట్టిన చేతులు, చేతులతో సంబంధం లేని చె మి కీ ర వి క, వీ టి తో ఆ బగ్గిలో ప్రయాణంచేస్తూవుంటే చూ చే వా రి క ళ్లు స త్తె మ్మ సార్టు తోపాటువెళ్లి కృష్ణమూర్తిగారి కొత్తమేడ దగ్గర తుమ్మెదల్లా వాలేయి. అంచేత సత్తెమ్మగారి తల నిగనిగ లాడి పోతోంది. ఆ మట్టుగా కాలి గజ్జలు గలగల్లాడిపోతూ మేడ మెట్లెక్కి పడకటింట్లో కెళ్లి పారచూచింది. ఏముంది! తూగుటుయ్యాల్లో తుళ్లిపడుతుయున్న రాధాకృష్ణులు ప్రత్యక్షమయ్యారు ఏడుపుగార్ని సహాయం కోరింది, దానికి తోడు తామసంగాడు తటస్థం అయ్యారు. యీ ఇద్దరి బలంచూచుకుని విదరకు ఝుణాయించి రాధచెయ్యి పట్టుకు క్రిందకు దిగలాగి కృష్ణమూర్తివారిని పూర్వం బాకీకోసం కుడికాలుతో ఒక్కతాపు తన్నింది. పాపం పగపట్టిన నల్లతాచులా జడ నల్లల్లాడించుకుంటూ రాధ లేచి నుంచుంది, కృష్ణుడు తన భార్యచేత తన్నవమానం చేయించినందుకు మన్మథుడుగారి కోర్టులో మానసష్టం దావాదాఖలు చెయ్యడంకోసం కొరచూపుల నోటీసులు, నిటూర్పు బంట్రోతులద్వారా జారీచేస్తూను, సంతలో పెద్ద మనుష్యుల్లా చక్కావచ్చి నిటూర్పు వాయువు లేమోచెప్పబోతే సాక్షులికి మరికా స్తకోపం వస్తూంది కూడాను. ఇదిలా ఉండగా మన్మథుడైతే సవతి కొడుకపడంచేతను న్యాయం చెపుతాడో చెప్పడోనని సత్తెమ్మగారు వసంతునిగాని కోర్టులో విడాకులు దావాకోసం క్రూరదృష్టులద్వారా కంగాళీ నోటీసులు. యీ పరిస్థితుల్లో వుండగా గోడ చాటునుంచి సంగతంతా చూస్తూవున్న రుక్మిణమ్మగారు చక్కా వచ్చింది వీళ్లలో న్యాయ మాలోచించడానికివచ్చి. ఊరుకోకుండ వంటైంది భోజనానికి లెండి అంది ...అంతా ప్రతివాదులైతే ఈవిడే ఆయన్ని వల్లో వేసుకొని కులకవచ్చునుగదాయని సంతోష ముఖంతోటి. కృష్ణమూర్తిగారికి విహారస్థానాలు మరొకళ్ల ఇళ్లయినప్పటికి భోజనస్థానం మాత్రం రుక్మిణమ్మగారిల్లే లెండి. కృష్ణమూర్తి ఇంతవరకు మనసులో ఏదో ఆలోచించుకుంటూ లేచి నుంచున్నాడు సత్యభామ తన్నడంచేత కొంచెం కుంటుతూను. అతి ప్రయత్నంమీద లేనిపోనికోపం తెచ్చుకున్నాడు.

(1) ప్రతివాదిచేసిన తప్పునకుగాను వాది ఆ జన్మాంతము, అవసరము వచ్చినపుడల్లా బాహుపాశములచే బంధించి సాక్షులను దగ్గర కాపలాయుంచుటకు నిర్ణయించడమైనది.

(2) ఇటుపైని వాది ఇష్టములేనిదే ప్రతివాది సత్తెమ్మవగైరాల గృహములకు పోరాదు.

(3) వాడికి వంటచేయుట చేతకాదుగాన వాడివలన సంగీతము మాత్రంవింటూ భోజనము మాత్రం వాడితోసహా రుక్మిణమ్మ గారింట్లోనే జరుగవలెను,

ఇట్లు

"ప్రేమ సామ్రాజ్యాధిపతి"

ఈ తీర్పువినడమే తడువుగా కృష్ణమూర్తివారిమీద రాధాదేవి డిక్రీ ప్రకారంగా అమలు జరిపేసింది. కృష్ణమూర్తివారుకూడా సాక్షులతో పోరాడడంకోసం వాడితో సహా బాహువులతో బంధించేశాడు ఈ సమయంలో సత్తెమ్మగారు రుక్మిణమ్మగారి దగ్గర మెల్లిగాచేరింది.

"అక్కయ్యా! రాధాదేవి కృష్ణుడికి మేనత్తకాదుటే! అదేమిటల్లా విరగబడి కౌగలించుకుంటూరిద్దరూను!"

"అయితేనేమి అదో దాంపత్యం."

"సత్యా ఇదుగో ఇదివరలోలాగ ఇప్పుడుకూడా తంటే ఒప్పుకోము. పూర్వం నీ హయాం ఇప్పుడు రాధాదేవిహయాం, ఇపుడు నాపై రాధాదేవి మాననష్టంకోసం దావాతెస్తే అనుభవించక తప్పుతుందా" యిలాయీాయన అంటూవున్న చిరుకాకితాలమీద ప్రేమాక్షరాలతోటి కంప్లైంటు దాఖలు

మన్మధుని కోర్టులో రాధాదేవి కృష్ణమూర్తివారిమీద. యీ సమయంలో కృష్ణమూర్తివారు సాక్షులచాటున దాక్కున్నాడు శిక్ష విధిస్తారేమోనని. కోర్టువారి విచారణ పూర్తిఅయింది. జడ్జిమెంటు యీ మోస్తరుగా ప్రకటన చేశారు.

---


## అజ్ఞాత పాండవము

దొరతనమువారిచే పఠనీయగ్రంథముగా అంగీకరించబడినది ప్రతి 1-కి రు 0-10-0

## సహదేవ పశుచికిత్స

(తాత్పర్య సహితము)

పశువులకు గలుగుసకలవ్యాధులకు చికిత్సలు తేటతెల్లముగా తెలుపబడినవి. ప్రతి 1-కి రు 0-2-0

## ఐరోపాఖండ యుద్ధచరిత్రము

భూగోళచిత్ర భావపట సహితము

1—వ భాగం 0—8—0

2—వ భాగం 0—12—0

## సోదరప్రేమ లేక మాధవరావు

నీతిదాయకమగు నవల.

దొరతనమువారిచే పాఠశాలలకు అంగీకరింపబడినది.

ప్రతి 1-కి 0—10—0

ఆనందబోధిని ఆఫీస్,

సౌకారుపేట, మదరాసు.



కామశాస్త్రములు—అంతఃపురకాంతలు

కామశాస్త్రములను పూర్వము అంతఃపురకాంతలు కూడ పఠించేవారు. అటువంటిఅవసర గ్రంథములు నేడు అందరును చదువుటకు అవకాశ మేర్పడినది. సచిత్రములతోకులభక్తులిని వ్రాయబడిన రసవత్తర శాస్త్ర గ్రంథములు.

సతీపతి కుతూహాల రహస్యములు

వెల రు .2-0-0

దాంపత్య రహస్యములు వెల రు. 1-0-0

మన్మథ సామ్రాజ్యము వెల రు. 0-8-0

పడకటింటి రహస్యములు వెల రు. 0-8-0

స్త్రీ పురుష ప్రేమ రహస్యములు వెల రు. 1-0-0

పడకటింటి ముచ్చటలు వెల రు. 0-8-0

శరీరమర్మశాస్త్రము వెల రు. 1-0-0

(పోష్టు ఖర్చులు ప్రత్యేకము)

ఆర్య బుక్ డిపో,

ట్రిప్లికేన్, మదరాసు.